



# అన్యాయమా! జిందాబాద్!

కందుకూరి వెంకట మహాలక్ష్మి

స్ట్రెచ్చర్ మీద శవం
ఆ శవం చుట్టూ ఫస్టియర్ విద్యార్థినీవిద్యార్థులు.
వారి మొహాలు కందగడ్డల్లా వున్నాయి. ఆవేశాలతో వారి గుండెలు ఎగిసెగిసి పడుతున్నాయి.

వారందరినీ చలింపజేసిన విషయం ఒక్కటే- పట్టలేని కోపం, బాధతో బిగపట్టుకుని నిలబడ్డ వారు ఒకరితో ఒకరు మాట్లాడుకోవటంలేదు. వారి కళ్ళు ప్రిన్సిపాల్ రాకకై ఎదురుచూస్తున్నాయి. వారి కోపావేశాలు చెమటబిందువుల రూపంలో వారి ముఖాలనుంచి కారి వారి గుండెల్లో రగులుకున్న మంటని తెలియజేస్తున్నాయి.

బూట్ల సవ్వడికి అంతా ఒక్కసారి మెట్లవైపు చూసారు. ప్రిన్సిపాల్ శాంతారాం హుందాగా నడుస్తూ వచ్చి గదిముందు నిలబడ్డ స్టూడెంట్లవైపు ప్రశ్నార్థకంగా, ఆశ్చర్యంగా చూస్తూ, జేబులోని రుమాలుతో కళ్ళజోడు తీసి ముఖానికి పట్టిన చమట తుడుచుకుంటూ "ఏమిటిలా వచ్చారు?"అన్నాడు ఆఖరిమెట్టుదగ్గరే ఆగి.పనిమీద పొరుగూరు వెళ్ళిన ఆయన అంతకు గంటక్రితమే ఊర్నించి వచ్చారు.

నిశ్శబ్దంగా అందరూ శవం వున్న స్ట్రెచ్చర్ ఆయనముందుకుతోసారు.

"ఇదేమిటి?" అన్నారు తొట్రుపాటుగా శాంతారాం.

"ఇది భువనేశ్వరి శవం సార్!"అన్నాడు అందులో ఒక విద్యార్థి శవంపై కప్పివున్న గుడ్డతీసి.

"ఆ-"అన్నాడు శాంతారాం షాక్ తిన్నవాడిలా.

"సార్! భువనేశ్వరి చనిపోయింది" అన్నాడు మరో విద్యార్థి.


"కాదుసార్! ఆత్మహత్య చేసుకుంది"మరో విద్యార్థిని.

"రాత్రి మూడుగంటలవేళ హాస్టల్ మూడో అంతస్థునుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది సార్!"ఇంకో విద్యార్థిని.

"హత్య చేయబడింది, ఆత్మహత్య అనరు దీన్నిసార్!" ఇంకో విద్యార్థి.

వారి మాటలు వింటూనే స్థాణువులా నిలబడిపోయిన ప్రిన్సిపాల్ నోట మాటరా-

Saraswata Niketanam, Acc. No. Vetapalem.



# సినిమా....

## సుమన్ "20వ శతాబ్దం"లో

"జనానికి ఎంత దూరంలో 20వ శతాబ్దం ఉంది, అవినీతికి ఎంత దగ్గరలో ఉంది అన్న దానికి విశ్లేషణ ఈ చిత్రం" అన్నారు కోడి రామకృష్ణ. ఈయన స్క్రీన్ ప్లే, దర్శకత్వంలో ఆర్.వి. విజయకుమార్ నిర్మించే సాయిరాం ఫిలిమ్స్ "20వ శతాబ్దం" చిత్రంలో సుమన్, విజి, సుమా రంగనాథ్, దేవరాజ్, కోకా రాఘవరావు ప్రభృతులు నటిస్తున్నారు. గణేష్‌పాత్రో మాటలు, కోడి లక్ష్మణరావు ఛాయ, రాజు శిల్పం, జె.వి.రాఘవులు సంగీతం, రావుశ్రీ సంయుక్త దర్శకత్వం, డి. రామాచారి నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు.

## "దగాకోరు దొంగలు"

"ఏడుగురు ప్రొఫెషనల్స్ చేసే సాహసం ప్రధాన ఇతివృత్తం. ఓ అమ్మాయి కిడ్నాప్ సమస్యను పరిష్కరించడానికి వీరెంతో తెగువను ప్రదర్శిస్తారు" అన్నారు సత్యారెడ్డి. ఈయన కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వంలో జి.ఆర్.కె. రాజు నిర్మించే విశ్వ చిత్రవారి "దగాకోరు దొంగలు" చిత్రంలో అర్జున్, నాగేంద్రబాబు, 'ఆహుతి' ప్రసాద్, సుధాకర్, 'మహర్షి' రాఘవ, సాయికిరణ్, వాణీ విశ్వనాథ్, సంధ్య వగైరా నటవర్గం. గణేష్‌పాత్రో మాటలు, వెన్నెలకంటి పాటలు, చక్రవర్తి - సంగీతం తెరవెనుక హంగులు.

-జి.వి.జి.

క పిచ్చివాడిలా వారివైపు చూసి గబగబా తన గదిలోకి వెళ్లి కుర్చీలో కూలబడిపోయి ముఖానికి రుమాలు అడ్డుపెట్టుకుని బల్లమీదికి ఒరిగిపోయాడు. ఆ వెనకే స్టూడెంట్లంతా లోపలికెళ్ళారు.

నిశ్శబ్దం ఆ గదిని భూతంలా భయపెడుతోంది.ఎంతో గొడవ చెయ్యాలని, అల్లరిపెట్టాలని వచ్చినవాళ్ళంతా శాంతారాంగార్ని చూడగానే కొయ్యబొమ్మల్లా నిలబడిపోయారు.

"ఎందుకిలా ఆత్మహత్య చేసుకుంది? కారణం ఏమిటి?"అని ప్రిన్సిపాల్ నెమ్మదిగా అడిగిన ప్రశ్నకి, ఫస్టియర్ బి.కాం.లో చేరిన రేవతి ముందుకొచ్చి "ఎందుకేమిటి సార్!

## అన్యాయమా! జిందాబాద్!

విరుదు వినోద్ అన్న థియ్యే స్టూడెంట్ ఆత్మహత్య ఎందుకు చేసుకున్నాడో అదేకారణంగా-భువనేశ్వరి కూడా ఆత్మహత్య చేసుకుంది"

"మీవంటి పెద్దలు, లెక్చరర్లు వుండి కూడా సీనియర్స్‌ని కంట్రోల్ చెయ్యలేనందుకు ఫలితంగా వారిద్దరూ మీ కాలేజీకి బలైపోయారు."

"విరుదు వినోద్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిసినప్పుడు మీరంతా కాస్తంత సీనియర్స్‌ని హెచ్చరించివుంటే, ఈనాడు మరో హత్య జరిగేదికాదు"

"కొత్తగా కాలేజీలో చేరిన విద్యార్థినీ, విద్యార్థుల్ని రేగింగ్ చేయడానికి కొన్ని హద్దులుంటాయిసార్!"

"మితిమీరి, హద్దులుదాటి రేగింగ్ చేసినప్పుడు ఆ అవమానాన్ని భరించలేక విందు ప్రాణాలు బలిపోతుంటే అరికట్టవలసిన బాధ్యత ఎవరిదిసార్?"

"రాండీ లక్షాధికారి కొడుకే కానివ్వండి, కోటీశ్వరుడే కానివ్వండి, రెండేసేళ్ళు ఒకే క్లాసులో చదవనివ్వండి-మాకేం నిమిత్తంలేదు. కానీ అతను, అతని అనుచరులు జూనియర్లపట్ల ప్రవర్తించే ప్రవర్తనని అరికట్టలేకపోవడం విజం-

గా ఈ కాలేజీకే అవమానం, జీడిమచ్చసార్!"

"కాలేజీ సిబ్బందికి పెద్దవాడి కొడుకన్న భయం వుంటే వుండుగాక- దానికి ఫలితం-గా అమాయకుల్ని బలిచెయ్యడం అన్యాయం సార్! "

"అసలేం జరిగిందో ఎలా జరిగిందో నే చెప్తా వినండి:

నిరుడు వినోద్‌ని రాగింగ్ పేరిట రాంజీ గేంగు విద్యార్థినీ విద్యార్థులమధ్య ప్యాంటూ, డ్రాయరూ విప్పించి పరిగెత్తించినదానికి ఫలితంగా అవమానంతో అతను రైలుక్రింద తలెట్టేశాడుట కదా? నిన్న అదే రాంజీ, గేంగ్ కలిసి క్లాస్‌రూం తలుపులేసి భువనేశ్వరిని "మమ్మల్ని అందర్నీ నీ భర్తలనుకుని ముద్దివ్వాలి"అని ఒకరి తర్వాత ఒకరికి ముద్దులెట్టేవరకూ గొడవచేసి ఆమెచేత ఆ పని చేయించినదానికి ఫలితంగా తెల్లవారగట్ల మేడపైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. రాత్రల్లా అవమానంతో ఏడుస్తూనేవుందని ఆమె రూంమేట్ చెప్పింది.ఆమె చాలా సెన్సిటివ్‌ట సార్!"

"సార్! రాగింగ్ అనేది సరదాగా ఒక హద్దుల్లో వుండాలి. సీనియర్సు జూనియర్సు-ని వేళాకోళాలుచేసి, జోక్సువేసి పరిచయం చేసుకుని స్నేహితులవ్వాలి. కానీ యింత మితిమీరిన చేష్టలతో, అధికార, అహంకార దర్పాలతో ఏడిపించి, అల్లరిపెట్టి,అవమాన పర్చడం రాగింగ్ అవదుసార్! అది దౌర్జన్యం, రాక్షసత్వం, రౌడీజం అవుతుం-ది.అలాంటి దుండగ చర్యలవల్ల అవమానాన్ని భరించలేని సున్నిత హృదయాలు ఆత్మహత్యలకి గురవుతున్నాయి."

"కొందరు తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లల్ని చదివించుకుంటున్నారు.ఇలా దురాగ-తాలకి వారు బలైపోతుంటే వారి కడుపులో రగిలే చిచ్చుని ఎవరు అర్థం చేసుకుంటున్నారు సార్!"

"తల్లిదండ్రుల గుండెల్లో అలాంటి చిచ్చు పెట్టకుండా చూడవలసిన బాధ్యత ఎవరిది సార్!"

"మీ కాలేజీ విద్యార్థులు మీవద్ద అణుకు-వగా వుండి చదువుకోవాలేగానీ, కాలేజీ వాళ్ళకి అణగిమణగివుంటే ఫలితమిదే సార్!"

అంటూ ఒకరితరువాత ఒకరు నిలబెట్టి అడుగుతున్న ప్రశ్నలకి జవాబు చెప్పలేక కళ్లు మూసుకుని కుర్చీ వెనక్కి వాలిపోయి వింటు-న్న శాంతారాంని చూసి స్టూడెంట్లకి ఏంచె-య్యాలో తోచక "సారీ సార్! ఈసారయినా వారిపై తగిన చర్య తీసుకుని యికముం-దు అలాంటివి జరక్కుండా చేస్తారన్న ఆశ-తో మీవద్దకి వచ్చాంసార్! వస్తాం"అంటూ వెళ్ళిపోతున్న విద్యార్థులవైపు వెర్రివాడిలా చూస్తూ వుండిపోయాడు శాంతారాం.

ఏదో తప్పుచేసినట్లు మనసు బాధప-డుతోంది. స్టూడెంట్లు తన అసమర్థతని ఎత్తిచూపిస్తున్నప్పుడు అవమానంకన్నా బాధ ఎక్కువ కలిగింది శాంతారాంకి.

"నిజమే". తన కాలేజీలో యిది రెండో చావు. స్టూడెంట్లు చెప్పినట్లు వినోద్ ఆత్మహత్య చేసుకోగానే సరైనవిధంగా రాంజీకి బుద్ధిచెప్పివుంటే మరో హత్య జరిగివుండేదికాదు. తనుమాత్రం ఏంచేస్తాడు? రాంజీ పలుకుబడివున్న కోటీశ్వరుడి కొడుకు. పెద్దపెద్ద నాయకుల పలుకుబడి వుంది. అతని సీటుకూడా ఆ విధంగా వచ్చిందే! అలాంటి విద్యార్థి లెక్చరర్లకి, ప్రిన్సిపాల్‌కి పక్కలో బల్లెం వంటివాడే. అలాంటివాడికి కాలేజీ స్టాఫ్‌అంతా గడగడలాడుతూ ఒగ్గి, ఒదిగి వుండవలసిందే! వాడినేవిధంగానూ మందలించే హక్కుమాకు వుండదు. కాలేజీకి, స్టాఫ్‌కి యిలాంటి సంఘటనలవల్ల చెడ్డపేరొచ్చినా పరవాలేదు. పెద్దవాళ్ళ పిల్లల్ని మాత్రం మందలించే హక్కు ఎవరికీ లేదు. దుర్మార్గత్వం రాజ్యమేలుతున్నంతకాలం రాంజీలాంటి రౌడీల చేతుల్లో పావుల్లా విద్యాసంస్థలు ఆడవలసిందే!

"ఇన్నాళ్ళూ జరిగిందేదో జరిగింది. ఇక-ముందు యిలా జరక్కూడదు" అంటూ పిడి-



## ఓహో! వివాహం!

ఆకాశమంత పందిరిలో సీతారాముల కళ్యాణం ముత్యాల తలంబ్రాలతో జరిగిన విషయం మనకు పురాణాల ద్వారా తెలుసును. కాని ఈ యుగంలో...అదీ ఈ 'కలి'యుగంలో 20 కోట్లరూపాయలు ఖర్చుపెట్టి వివాహం జరిపించడమంటే మాటలా? మాటలేమిటి... చేతల్లో చూపించారు బొంబాయిలోని వజ్రవ్యాపారులు.

వజ్రాల వ్యాపారి భరత్‌షా కుమార్తె రేష్మాకు, కిశోర్ మెహతా కుమారుడు రాజీవ్‌కు యిటీవల బొంబాయిలో భారీ యెత్తున వివాహం జరిగింది.

వీరి కళ్యాణానికి ముద్రించిన ఒక్కొక్క శుభలేఖ ఖరీదే 500 రూపాయలటు. అతిథులకు శుభలేఖతోపాటు విలువైన బహుమతులు కూడా పంపించబడ్డాయట. ఈ శుభలేఖ ఆహ్వానం పది పేజీలుందట. మరి పది పేజీల్లో ఏం వ్రాశారో?

బొంబాయిలో తరచూ క్రికెట్



పోటీలు జరుగుతుండే వాంఖేడ్ స్టేడియంలో భారీ యెత్తున సినిమా సెట్టింగు మాదిరి కళ్యాణ మండపాన్ని నిర్మించారు, కండ్లు మిరుమిట్లుగొలిపేట్లు. ఈ పెళ్ళి తంతుకోసం స్టేడియంకు లక్షరూపాయల అద్దె చెల్లించారట.

ఇదంతా బాగానే వుంది గాని పెళ్ళి భోజనం విషయం... ఒక్కొక్క భోజనం ఖరీదు 300 రూపాయలట. ఇంత తిని జనాలు ఎలా హరాయించుకున్నారో!

దేశ విదేశాల నుంచి 15 వేల మంది హాజరైన ఈ వివాహానికి 60 కోట్ల రూపాయలు ఖర్చయిందంటున్నారు కుటుంబ వర్గాలు.

ఈ వివాహానికి హాజరైన విదేశీ అతిథులకు బస్ సౌకర్యాలే కాకుండా కొంతకాలం విహార యాత్ర చేయటానికి సౌకర్యాలు కూడా కల్పించారట, వచ్చిన అతిథులకు విందువినోదాలు సమకూర్చారట.

దక్షిణాఫ్రికా, యూరప్, జపాన్, అమెరికా దేశాల నుంచి వజ్రాల డీలర్లు ఈ వివాహానికి హాజరై నోరెళ్లబెట్టారట అక్కడి ఆడంబరాలు చూసి.

వజ్రాల పరిశ్రమలో పనిచేసే కార్మికులకుకనీస వేతనం చెల్లించలేని ఈ వజ్రాల వ్యాపారులు తమ పిల్లల పెళ్లిళ్లకు యిన్ని కోట్లు వ్యయం చేయటాన్ని ఆ కార్మికులు నిరసించారట. ఈ వ్యాపారులు పెట్టిన ఖర్చుతో మనం ఎన్ని పెళ్లిళ్లయినా చెయ్యవచ్చు కదూ!

ఆగర్భ శ్రీమంతుల పిల్లల పెళ్లిళ్లు యిలాగే జరుగుతాయి కాబోలు! ○

---

## అన్యాయమా! జిందాబాద్!

కిలి బిగించి బల్లమీద గుద్ది తనలో తను అనుకున్నాడు శాంతారాం.

భువనేశ్వరి తల్లికి ఒక్కగానొక్క బిడ్డ. పుట్టిన కొంతకాలానికే తండ్రిని పోగొట్టుకున్న భువనేశ్వరిని తల్లి కళ్ళల్లో పెట్టుకుని పెంచి పెద్దచేసింది. ఉన్న ఊళ్ళో ఇంటర్ దాకా చదివించి పైచదువుకి పట్నం పంపించింది. ఆ వూళ్ళోనే అన్నా, వదినా వున్నప్పటికీ వదినతో తనకి సత్సంబంధాలు లేనికారణంగా హాస్టల్‌లో పెట్టి అన్నగారితో కూతుర్ని చూస్తూవుండమని అప్పగించి, కూతురికి ఎన్నో జాగ్రత్తలు చెప్పి వెళ్ళింది భువనేశ్వరి తల్లి.

శోకసముద్రంలో మునిగి వున్న భువనేశ్వరి తల్లిని కూర్చోమని రాంజీని పిలిపించాడు శాంతారాం.

చేతిలో సిగరెట్‌తో ప్రిన్సిపాల్ గదిలోకి ప్రవేశించిన రాంజీని చూసి శాంతారాం కళ్ళు చింతనిప్పులే అయ్యాయి. కోపంతో నరాలన్నీ బిగుసుకుపోతున్నాయి. ఆవేశాన్ని అదుపులో పెట్టుకోలేక పరిసరాల్ని మరచి ఒక్క ఉదుటున లేచి రాంజీ కాలర్ పట్టుకుని చెంప ఛెళ్ళుమనిపించాడు.

ఊహించని ఈ హటాత్ పరిణామానికి రాంజీ కంగారుపడి, ఏంజరుగుతోందో తెలుసుకుని ఆయన పట్టు విడిపించుకోడానికి గింజుకోబోయి వెనుకనున్న బల్లమీదికి పడి, తలకి తగిలిన గాయం నుండి కారుతున్న రక్తాన్ని చేతితో అదిమిపట్టి లేవబోయేసరికి శాంతారాం మళ్ళీ కాలర్ పట్టి లేవనెత్తి ఈదవడా,ఆదవడా వాయగొట్టి,ఛీ-తుచ్ఛుడా! పెద్దవాడి కొడుకునన్న అహంకారంతో యిద్దరి ప్రాణాల్ని బలిగొన్నావు. ఇదిగో భువనేశ్వరి తల్లి- ఆ పిల్లని హత్య చేసినందుకు ఏం సమాధానంచెప్తావో చెప్పు! ఇడియెట్-నీ పొగరు, అహంకారంతో స్టూడెంట్లని యిష్టమొచ్చినట్లు హింసించి, వారి జీవితాలతో ఆటలాడి వారి తల్లితండ్రుల గుండెల్లో చిచ్చుపెడతావుట్రా రాస్కెల్ -నీ అంతు చూస్తా!" అంటూ ఆవేశంతో అరుస్తున్న ప్రిన్సిపాల్‌ని ఓ చీడపురుగుని చూసినట్లు చూసి వెటకారంగా నవ్వుతూ ఆ గదిలోంచి వెళ్ళిపోయాడు రాంజీ.

డబ్బు, పలుకుబడి వున్న పెద్దవాళ్ళు తిమ్మిని -బొమ్మిని,బొమ్మిని -తిమ్మిని చెయ్యగలరన్న నిజాన్ని నిరూపిస్తూమరో నెలరోజుల్లో శాంతారాంమీద ఏవేవో నేరాల్ని మోపి,లంచాలుచ్చుకుని కాలేజీలో స్టూడెంట్లని చేర్చుకున్నాడని ఆరోపించి ఉద్యోగం పీకేసారు. తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోడానికి పైవాళ్ల దగ్గరికి వెళ్ళినా పెద్దవాళ్ళతో పేచీలుపాముతో చెలగాటమన్న భయం వల్ల శాంతారాం నిర్దోషని తెలిసినా కలుగజేసుకోకుండా తప్పించుకున్నారంతా.

"వినోద్ పోయినప్పుడూరుకున్నట్టే యిప్పుడూ వూరుకుంటే ఈ ఉద్యోగం వూడేదికాదు. వినోద్ పరాయివాడుగనుక వూరుకున్నారు. భువనేశ్వరి చెల్లెలి కూతురు గనుక ప్రేమ పుట్టుకొచ్చి వాడిమీద ఎగిరారు. పెద్దవాళ్ళ జోలికెళ్ళడం ఎందుకు? ఇలా ఉద్యోగం పీక్కోడం ఎందుకు?? అడగండి-యిప్పుడు మీచెల్లెల్ని పిల్చి-మనల్నీ,పిల్లల్నీ పోషిస్తుందేమో?! దానికీ, నాకూ పడదని తెలిసీ దాని కూతుర్ని మీ కాలేజీలో చేర్పించి నాకు తెలీనివ్వకుండా దాన్ని హాస్టల్‌లో పెడితే విషయం దాగుతుందనుకున్నారా? మీ చెల్లెలికి కూతురే పోయింది. పోయిందెలాగా తిరిగిరాదు, నా పిల్లలికో?? నూరేళ్ళ భవిష్యత్ నాశనం అయింది!! అంటూ ఎగురుతున్న భార్యకి జవాబుచెప్పలేని శాంతారాం 'అన్యాయమా! జిందాబాద్!! లోకమంటే ఇదే బాబూ!' -అన్నాడు గట్టిగా నిట్టూరుస్తూ. ○